క్లుప్తంగా

4న వారపు సంత బంద్

కోసిగి: జూన్ 4వ తేదిన ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు కోసిగిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఈ కారణంగా మంగళవారం వారపు సంత మార్కెట్‌ను బంద్ చేయాలని పంచాయతీ ఈఓ తిరుమలేశ్వర రెడ్డి సూచించారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. వారపు సంత మార్కెట్, మద్యం, మటన్, చికెన్ మాంసం దుకాణాలు తెరవరాదని సూచించారు. వ్యాపారులు సహకరించాలని, నిబంధనలు అతిక్రమించి దుకాణాలు తెరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దర్గాకు తరలివచ్చిన భక్తులు



దర్గాలో ఫాతేహాలు నిర్వహిస్తున్న భక్తులు

కౌతాళం: జిల్లాలో ప్రసిద్ధి చెందిన దర్గాల్లో ఒకటైన కౌతాళం జగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గాకు భక్తులు తరలివచ్చి ఫాతేహాలు చేపట్టారు. గురువారం స్వామి వారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. కొంత మంది భక్తులు మొక్కుబడులకు అనుగుణంగా పిండి వంటలు వండి స్వామికి నైవేద్యం సమర్పించారు. అంతకు ముందు తెల్లవారుజామున ధర్మకర్త సయ్యద్ మున్నాపాషా, పీఠాధిపతి ఖాదర్ బాషా స్వామి వారి సమాధికి గంధం పూసి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

హాస్టల్ వసతికి దరఖాస్తు చేసుకోండి

కౌతాళం: మండల పరిధిలోని నదిచాగి గ్రామంలో తొంటదార్య మఠం వారు నిర్వహిస్తున్న ఉచిత హాస్టల్ వసతి కోసం అర్హులైన పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని మఠం పీఠాధిపతి చెన్నబసవేశ్వర, శివయోగి స్వాములు అన్నారు. మఠం ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాల నుంచి పేద విద్యార్థులకు ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తున్నామన్నారు. ఈ ఏడాది 25 మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నట్లు స్వామి వివరించారు. గురువారం హొళగుంద మండలం సుళవాయి, కురువళ్లి గ్రామాల నుంచి విద్యార్థులు వచ్చి దరఖాస్తు చేసుకున్నారు. జూన్ 12న పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి

మంత్రాలయం: మండలంలోని కల్లుదేవకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్రైవర్‌గా పని చేస్తూ విధులకు డుమ్మాకొట్టే మహబూబ్ బాషాపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డీటీ రాఘవేంద్రను కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. మహబూబ్ బాషా గత కొద్ది సంవత్సరాలుగా హస్పిటల్‌లో డ్యూటీ చేస్తున్నట్లు హాజరు నమోదుచేసుకుంటూ ఎమ్మిగనూరులో ఓ ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లో పనిచేస్తున్నాడని చెప్పారు. డాక్టర్ గోవిందమ్మ సహకరిస్తుండడంతో ఆయన ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందని ఆరోపించారు. ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రైవేట్ హోమ్‌లో పనిచేస్తున్న మహబూబ్‌బాషాపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్మికుల సంక్షేమానికి కృషి

ఎమ్మిగనూరుటౌన్: కార్మికుల సంక్షేమమే సీఐటీయూ ధ్యేయమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, మండల కార్యదర్శి గోవిందు స్పష్టం చేశారు. సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద సీఐటీయూ జెండాను వారు ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికుల పక్షాన సీఐటీయూ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు చేపట్టి వారి హక్కులను సాధించడంతో పాటు ఎన్నో సమస్యలు పరిష్కరించడం జరిగిందని వివరించారు. సీఐటీయూ నాయకులు రాముడు, అనుబంధ సంఘాల నాయకులు గోవర్ధనమ్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

రేపు హనుమాన్ జయంతి వేడుకలు



అంబేడ్కర్‌నగర్‌లో వెలసిన ఆంజనేయస్వామి

ఆదోని అర్బన్: పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో వెలసిన అభయాంజనేయ స్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. వేకువజామునుంచి గణపతిపూజ, శివ, సీతారామలక్ష్మణుల పూజ, నవగ్రహపూజ, పంచామృతాభిషేకం, నైవేద్య పూజలు జరుగుతాయని వెల్లడించారు. అలాగే సామూహిక వివాహాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారులు శ్రీనివాసులుస్వామి, తిమ్మయ్య స్వామి తెలిపారు. సాయంత్రం స్వామివారి రథోత్సవ కార్యక్రమం ఉంటుందని, భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



లక్ష్మమ్మవ్వను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి దంపతులు



అశేష భక్తజనం నడుమ లక్ష్మమ్మవ్వ రథోత్సవం



ఆలయ గర్భగుడికి బంగారు తోరణం, పూల అలంకరణ

రమణీయం.. లక్ష్మమ్మవ్వ వెండి రథోత్సవం

- అశేష జనవాహిని మధ్య వైభవంగా ఉత్సవాలు
- 'లక్ష్మమ్మవ్వకు జై' నామస్మరణతో మార్మోగిన పట్టణం
- 5 గంటల పాటు పురవీధుల గుండా సాగిన రథం
- కలశాలతో పాల్గొన్న చిన్నారులు, మహిళలు
- రథాన్ని లాగిన అవ్వ సేవాసమితి సభ్యులు



రథోత్సవంలో కలశాలతో పాల్గొన్న మహిళలు, చిన్నారులు

ఆదోని అర్బన్: భక్తుల ఇలవేల్పు మహాయోగి లక్ష్మమ్మవ్వ 92వ వెండి రథోత్సవాన్ని గురువారం ఆలయ నిర్వాహకులు రాచోటి రామయ్య ఆధ్వర్యంలో అశేష జనవాహిని మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. డోలు, సన్నాయి, భాజాభజంత్రీల మధ్య భక్తులు 'లక్ష్మమ్మవ్వకు జై' నామస్మరణ చేయగా రథోత్సవం ముందుకు సాగింది. వెండి రథంపై శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ బంగారు విగ్రహాన్ని కొలువుదీర్చి పురవీధుల్లో భక్త జనసందోహం మధ్య అవ్వా సేవాసమితి సభ్యులు రథాన్ని లాగారు. దాదాపు 5 గంటల పాటు పురవీధులగుండా రథోత్సవం నిర్వహించగా భక్తులు అవ్వవారిని దర్శించుకున్నారు. రథం ముందు మూసానహళ్లి గ్రామ చిన్నారులు, మహిళలు కలశాలతో ముందుకు సాగారు.

జీడిపప్పు, బాదంతో అలంకరణ

మహాయోగి లక్ష్మమ్మవ్వ విగ్రహానికి తెల్లవారుజామున క్షీరాభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలు, పూల అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా జీడిపప్పు, ఎండుద్రాక్ష, బాదం గింజలతో అవ్వ విగ్రహాన్ని అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వేకువజాము నుంచి రాత్రి 10 గంటల వరకు పట్టణ, గ్రామీణ భక్తులు, కొత్తగా పెళ్లి అయిన జంటలు, అవ్వవారిని దర్శించుకున్నారు.

లక్ష్మమ్మవ్వ సేవలో ఎమ్మెల్యే, డీఎస్పీ దంపతులు

మహాయోగి లక్ష్మమ్మవ్వ 92వ వెండి రథోత్సవంలో భాగంగా గురువారం అవ్వవారిని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి దంపతులు, డీఎస్పీ శివనారాయణస్వామి దంపతులు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ నిర్వాహకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అవ్వకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే, డీఎస్పీ దంపతులకు శాలువా కప్పి సన్మానించారు. లక్ష్మమ్మవ్వ జ్ఞాపికను అందజేశారు.

భక్తులకు అన్నదానం

లక్ష్మమ్మవ్వ రథోత్సవం సందర్భంగా ఏటా మాదిరిగానే దాతల సహకారంతో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి ఆలయ నిర్వాహకులు ప్రధాన రహదారుల్లో అవ్వ ఆలయం ముందు డేరా వేసి భక్తులకు అన్నదానం చేపట్టారు. డీఎస్పీ శివనారాయణస్వామి దంపతుల చేతులమీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే అల్మూరు మఠం మహర్షి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. స్థానిక సంతపేటలో అవ్వను దర్శించుకుని వస్తున్న భక్తులకు ప్రత్యేక వంటకాలతో భోజనం వడ్డించారు. అదేవిధంగా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, తాగునీరు అందించారు.

భారీ బందోబస్తు

అవ్వ వారి రథోత్సవంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ శివనారాయణస్వామి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. అలాగే సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేశారు. స్పెషల్ పార్టీ పోలీసులు, ఎస్‌ఐలు, సీఐలు, కానిస్టేబుళ్లతో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ట్రైనీ డీఎస్పీ ధీరజ్, సీఐలు తేజమూర్తి, గోపి, నరసింహరాజు, మంజునాథ్, విజయలక్ష్మి, నిరంజన్ రెడ్డి, ఎస్‌ఐలు మధుసూదన్, నాగేంద్ర, పోలీసు సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో లక్ష్మమ్మవ్వ

కనకవీడు గ్రామంలో..

నందవరం: కనకవీడు గ్రామ భక్తుల ఇలవేల్పు అవధూత శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ జాతర మహోత్సవం సందర్భంగా గురువారం అవ్వ ప్రభోత్సవం భాజా భజంత్రీలు, డోలు సన్నాయిల నడుమ అత్యంత వైభవంగా సాగింది. ఆలయ పురోహితుల ఆధ్వర్యంలో తెల్లవారుజామున అవ్వ మూలవిరాట్‌కు క్షీరాభిషేకం, పట్టువస్త్రాలు, పూల అలంకరణతో విశేష పూజలు చేపట్టారు. గ్రామస్తులు పిండి వంటలు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం లక్ష్మమ్మవ్వ చిత్రపటం ప్రభపై ఉంచి నంది కోలు సేవతో పాటు భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ప్రభోత్సవం వైభవంగా సాగింది. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంతరెడ్డి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సర్పంచ్ మద్దీశ్వరి, వైస్ ఎంపీపీ షేక్‌సాహెబ్, ఎంపీటీసీ సుశీలమ్మ, ఉప సర్పంచ్ లక్ష్మీకాంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మమ్మవ్వ దర్శనం కోసం క్యూలో వేచిఉన్న భక్తులు



రథంపై ఆశీనులైన అవ్వవారి ఉత్సవమూర్తి



బందోబస్తులో ట్రైనీ డీఎస్పీ, సీఐలు

విద్యార్థులకు రుచికరమైన భోజనం వడ్డించాలి



వంట చేసి చూపుతున్న ట్రైనర్ శివకుమారి

కోసిగి: ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు రుచికరమైన భోజనం, మెనూ ప్రకారం వడ్డించాలని విజయవాడలో శిక్షణ పొందిన ట్రైనర్ శివకుమారి మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకురాలకు సూచించారు. స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో గురువారం ఎంఈఓ–2 నాగేశప్ప ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన నిర్వాహకురాలకు ఒక్క రోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా వంట తయారు చేసి అవగాహన కల్పించారు. సోమవారం నుంచి శనివారం వరకు రోజుకోరకం వంట చేసి పిల్లలకు వడ్డించాల్సి ఉంటుందన్నారు. అలాగే నిర్వాహకులు వంటగది పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చేతులకు గ్లౌజులు ధరించి శుభ్రత పాటిస్తూ భోజనం తయారు చేయాల్సి ఉంటుందన్నారు. తాజా ఆకుకూరలు, కూరగాయలు వినియోగించాలని సూచించారు. పాఠశాలలు తెరిచిన వెంటనే మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం తయారు చేయాల్సి ఉంటుందన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల వంట ఏజెన్సీ నిర్వహకులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత



పట్టుబడిన మద్యంను చూపుతున్న సెబ్ సీఐ భార్గవరెడ్డి

ఎమ్మిగనూరురూరల్: సెబ్ సర్కిల్ పరిధిలోని నందవరం మండలంలో కర్ణాటక మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ భార్గవరెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక సెబ్ కార్యాలయం ఆవరణలో పట్టుబడిన మద్యంను చూపుతూ వివరాలు వెల్లడించారు. నందవరం మండలం నాగలదిన్నె నుంచి మంత్రాలయం వెళ్లే దారిలో తెల్లవారుజామున తనిఖీ చేస్తుండగా అక్రమంగా కర్నాటక మద్యం కలిగిఉన్న పట్టణంలోని ఇంద్రానగర్‌కు చెందిన మమతను అరెస్ట్ చేసి నాలుగు బాక్సుల్లోని 384 (90 ఎంఎల్) ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన మద్యం విలువ రూ.25 వేలు ఉంటుందని తెలిపారు. నిందితురాలిని కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించినట్లు చెప్పారు. సర్కిల్ పరిధిలో ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయించినా, తరలిస్తున్నట్లు తెలిసినా వెంటనే తన సెల్ నెంబర్ 94409 02579కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని సీఐ పేర్కొన్నారు. తనిఖీల్లో ఎస్‌ఐ సత్యనారాయణ, హెడ్‌కానిస్టేబుల్ లింగప్రసాద్, గోపాల్, కానిస్టేబుళ్లు శ్రీనివాసగౌడ్, నరసింహారెడ్డి, భరత్, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు ఉద్యమించాలి

ఆదోని రూరల్: కార్మికులు, ఉద్యోగుల హక్కుల సాధనకు ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.అంజిబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదోనిలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.అంజిబాబు, పట్టణ కార్యదర్శి గోపాల్ మాట్లాడారు. 30–05–1970లో కలకత్తాలో సీఐటీయూ ఆవిర్భవించిందన్నారు. ఆనాటి నుంచి వర్గ పోరాట సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ పరిరక్షణ, ప్రయివేటీకరణ వ్యతిరేక ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లు అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికుల పోరాటాలకు సీఐటీయూ అండగా నిలుస్తోందని వివరించారు. సీఐటీయూ అధ్యక్షులు తిప్పన్న, సహాయ కార్యదర్శి లక్ష్మన్న, సీడబ్ల్యూసీ హమాలీ యూనియన్ నాయకులు మారెన్న, ఉరుకుందప్ప, ఆటో యూనియన్ శంకర్, చంద్ర, గోవింద్, కృష్ణమూర్తి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.అంజిబాబు

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

కోసిగి: మండల కేంద్రంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సీఐటీయూ జెండాను ఆ సంఘం మండల కార్యదర్శి రాముడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సమస్య పరిష్కారం కోసం సీఐటీయూ ఆవిర్భవించిందన్నారు. రైతు సంఘం మండల కార్యదర్శి వీరేష్, కేవీపీఎస్ మండల కార్యదర్శి హనుమంతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మహానంది, నాగరాజు, శ్రీను, లక్ష్మన్న, వీరారెడ్డి, వీరేష్, ఆనంద్ ఉన్నారు.

కోలుకోలేక మహిళ మృతి

ఎమ్మిగనూరురూరల్: కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక బోయ శాంతమ్మ (39) మృతి చెందింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని సోగనూరు గ్రామానికి చెందిన బోయ పరశురాముడు, శాంతమ్మల కుమార్తె ఉమను అదే గ్రామానికి చెందిన శ్రీనప్ప కుమారుడు శివకు ఇచ్చి ఏడాది కిత్రం వివాహం జరిపించారు. కొన్ని నెలలు కాపురం సజావుగా సాగింది. తర్వాత మనస్పర్థలు తలెత్తడంతో భర్త శివ, మామ శ్రీనప్ప సూటిపోటి మాటలతో ఉమను వేధించేవారు. దీంతో విరక్తిచెంది పుట్టింటికి వచ్చిన ఉమ మెట్టినింటికి వెళ్లలేదు. కొన్ని రోజులుగా ఇరు కుటుంబాల వారు పెద్దల సమక్షంలో పంచాయితీ చేస్తున్నా సమస్య కొలిక్కిరాలేదు. ఇదే విషయంలో ఈ నెల 20న వాగ్వాదం జరగడంతో రెండు కుటుంబాల వారు కేసులు పెట్టుకున్నారు. దీంతో మనస్తాపం చెందిన బోయ శాంతమ్మ ఈనెల 28న పురుగు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. కుటుంబ సభ్యులు చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కోలుకోలేక ఆమె బుధవారం మృతి చెందింది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని గ్రామానికి తరలించారు. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు శీనప్ప, శివ, నాగరాజు, మరికొందరిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ శరత్‌కుమార్‌రెడ్డి గురువారం సాయంత్రం తెలిపారు. గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి



మాట్లాడుతున్న ఎంఈఓ–2 మధుసూదన్‌రాజు

ఎమ్మిగనూరురూరల్: పాఠశాలల్లో విద్యార్థులకు వడ్డించే భోజనం నాణ్యతగా ఉండాలని మండల విద్యాధికారి–2 మధుసూదన్‌రాజు సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో గురువారం పట్టణ, మండలాలకు చెందిన మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 12న పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయని, విద్యార్థులకు వడ్డించే భోజనంలో మెనూ తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. నాణ్యత, శుభ్రత పాటించాలని ఏజెన్సీలను తొలగించి వారి స్థానంలో కొత్త వారికి అవకాశం ఇస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన రోజువారీ మెనూ ప్రకారం ఆహారం ఎలా తయారుచేయాలో వంట ఏజెన్సీ వారికి వీడియో ద్వారా చూయించారు. శిక్షణలో రిసోర్స్ పర్సన్లు, సీఆర్పీలు, వంట ఏజెన్సీ సిబ్బంది, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపొందాలని పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న వై.ప్రదీప్‌రెడ్డి యూత్ కమిటీ సభ్యులు

పెద్దకడబూరు: రాష్ట్రంలో మరోమారు వైఎస్సార్‌సీపీ అఖండ విజయం సాధించడంతో పాటు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రిగా బాధ్యతలకు స్వీకరించి ప్రజలకు సేవచేసే భాగ్యం కలిగించాలని కోరుతూ వై.ప్రదీప్‌రెడ్డి యూత్ కమిటీ సభ్యులు శ్రీకృష్ణ, నర్సిరెడ్డి, మహాదేవ మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని కోరుకున్నారు. మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామం నుంచి మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనానికి వారు 32 కి.మీ పాదయాత్రగా వచ్చి స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అఖండ విజయం సాధించడంతో పాటు మంత్రాలయం ఎమ్మెల్యేగా వై.బాలనాగిరెడ్డి నాలుగోసారి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు.



శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ నం.72, ఆదోని

ఫ్లవర్ బజార్, ఆదోని - 518301, కర్నూలు జిల్లా.

వేలము/అమ్మకము ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది జనులకు తెలియజేయడమేమనగా సెక్షన్ 13(2) సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద OD No. 20022095001549 శ్రీమతి పి.కళావతి భర్త టి.రఘునాథ్, గ్యారెంటర్‌గా టి.రఘునాథ్ తండ్రి టి.శ్రీరాములు ప్లాట్ నెం. 74, L.P.No.140/1989, సాదాపురం గ్రామ పంచాయితి, with in the సబ్ రిజిస్ట్రార్ ఆదోని, మరియు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ కర్నూలు, ప్లాటును శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ వారిచే బహిరంగ వేలములో అమ్మబడును.

వేలం తేది: 02-07-2024 మంగళవారము, సమయం : 11.00 A.M.
రిజర్వు ధర రూ. 32,00,000-00
వేలము నిర్వహించు స్థలము : బ్యాంకు పై అంతస్తులో..
వివరములకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 08512-252922, 99850 73898, C.E.O. No. : 98493 60555

ఆస్తి కొలతలు : మరియు చెక్కుబంది

Bounded by :
On the East : 33 Feet Road, **On the North** : Plot No. 73
On the West : Plot No. 68 & 69, **On the South** : Plot No. 75, 76, 77
Mesurments :
East - West : to words North Side 100 feet 0r 30.48 mtrs.
to words Southern Side 140 feet 0r 42.67 mtrs.
North-South : to words Eastern Side 26 feet 0r 7.92 mtrs.
to words Western Side 60 feet 0r 18.29 mtrs.
Total Area of the site : 573.33 Sq. Yards or 11.94 Cents.

వేలం / అమ్మకం నియమ నిబంధనలు :

1. పైన తెలిపిన తనఖా పెట్టిన కొనుగోలు కోసం శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో–ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, ఆదోని. కర్నూలు జిల్లాలో తేది: 02/07/2024 మంగళవారం ఉదయం 10.00 గంటల్లోగా సీల్డు కొటేషన్లు కోరబడుచున్నవి. కొటేషన్ ఫారాలు, శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో–ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ మెయిన్ బ్రాంచిలో లభిస్తాయి.
2. సీల్డ్ కొటేషన్స్ తెరచిన తరువాత వాటిలో రిజర్వుధర కన్న ఎక్కువ ఉన్నచో అక్కడి నుండి వేలం పాట ప్రారంభించబడును. మరియు రిజర్వు ధర కన్నా తక్కువ ఉన్నచో మరియు రిజర్వు ధరతో వేలం పాట ప్రారంభించబడును.
3. వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గల బిడ్డర్లు పై తెలిపిన రిజర్వు ధరలో రూ. 10,000/- (అక్షరాల పది వేల రూపాయలు) తిరిగి చెల్లించబడే డిపాజిట్ (బయాన) ను శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో–ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ ఆదోని వారి పేరున చెల్లించబడేలా తీసిన పేఆర్డర్/ డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించాలి.
4. అత్యధిక అమ్మకం ధరను ఆఫర్ చేసిన కృతార్థుడైన బిడ్డరు బిడ్ మొత్తములో 25% మొత్తం (బయానాతో సహా) అదే రోజున చెల్లించాలి. మరియు మిగిలిన బిడ్ మొత్తమును 15 రోజులలోగా శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో–ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ పేరున పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలి. లేనియెడల డిపాజిట్ చేసిన పూర్తి మొత్తం జప్తు చేసుకోబడును. మరియు ఆస్తి తిరిగి విక్రయించబడును. మరియు తరువాత అది తదుపరి విక్రయించబడితే ఆస్తి లేదా అందులోని మొత్తంలోని ఏదేని భాగానికి సంబంధించి విఫలమైన కొనుగోలుదారు అన్ని క్లెయిములను కోల్పోతారు.
5. సెక్యూర్డ్ క్రెడిటార్‌చే అమ్మకం నిర్ధారించబడిన మీదట మరియు చెల్లింపు నిబంధనలు పాటించినట్లయితే అమ్మకపు అధికారములు వినియోగించుకునే అధీకృత అధికారి SARFAESI చట్టంకు అనుబంధంగా V లో ఇచ్చిన విదానంలో కొనుగోలుదారు పేరున స్థిరాస్థి అమ్మకపు సర్టిఫికెట్‌ను జారీ చేస్తారు.
6. ఆస్తి **"ఎక్కడ ఉన్నది అక్కడ మరియు ఎల ఉన్నది అలా"** పద్ధతిన మరియు చట్టం SARFAESI 2002లో నిర్దేశించిన నిబంధనలకు లోబడి విక్రయించబడును. అన్ని పన్నులు మెయిన్‌టెనెన్స్ చార్జీలు, ఆస్తి పన్నులు, విద్యుత్ బిల్లులు వంటి మొత్తాలను కృతార్థుడైన బిడ్డరు మాత్రమే భరించాలి.
7. పైన పేర్కొన్న ఆస్తి "రిజర్వు ధర కంటే తక్కువగా విక్రయించబడదు.
8. ఎట్టి కారణాలు తెలియచేయకుండా అధీకృత అధికారి బిడ్/ కొటేషన్‌ను అంగీకరించవచ్చును/ తిరస్కరించవచ్చును. లేదా పైన పేర్కొన్న ఆస్తి వేలమును వాయిదా వేయవచ్చును/ రద్దు చేయవచ్చును.
9. కృతార్థుడైన బిడ్డరు కన్వేయన్స్ రిజిస్ట్రేషన్ ఫీ, స్టాంప్ డ్యూటీ మొదలగువాటి కొరకు వర్తించు విధంగా చెల్లించదగు ఛార్జీలన్నింటిని భరించాలి.
10. ఆస్తుల తనిఖీలు మరియు ఇతర వివరములకు ఆఫీసు వేళలో దయచేసి సంప్రదించండి. **08512-252922. 99850 73898, సి.ఇ.ఓ. - 98493 60555** కు డయల్ చేయండి.
11. హెచ్చుపాటదారు పేర అమ్మకం సర్టిఫికేట్ వాస్తవ రిజిస్ట్రేషన్‌కు ముందు రుణగ్రహీత బ్యాంకుకు చెల్లించవలసిన రుణాలు (బ్యాంకుకు అయిన అన్ని ఖర్చులతో కలిపి) చెల్లిస్తే వేలము రద్దు చేయబడుతుంది. హెచ్చు పాటదారు చెల్లించిన మొత్తం తిరిగి ఇవ్వబడుతుంది. వేలానికి అనుగుణంగా హెచ్చు పాటదారు డిపాజిట్ చేసిన మొత్తంపై వడ్డీ చెల్లించబడదు.

తేది: 31-05-2024, స్థలము : ఆదోని / సం/- అధీకృత అధికారి